బీఆర్ఎస్ కార్యకర్త వెంకన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

వెంకన్న కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

నూతనకల్, జూలై 16 : మండలంలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పులుసు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంగళవారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, కార్యదర్శి బత్తుల సాయిల్, మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, నాయకులు పులుసు లింగమల్లయ్య, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్‌కుమార్, జి. లింగరాజు, బిక్కి బుచ్చయ్య, మహేశ్వరం మల్లీకార్జున్, బాణాల సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

● సమష్టి కృషితోనే ఈ విజయం ● కళాశాల ప్రిన్సిపాల్ నాగు

విద్యాశాఖ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధికారులు

కోదాడటౌన్, జూలై 6 : సమష్టి కృషితోనే కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా సాధించామని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరేండ్లుగా తాను కళాశాలకు ప్రిన్సిపాల్‌గా ఉంటూ కళాశాలను ఉన్నతంగా తీర్చిదిద్ది గతేడాది న్యాక్ అక్రిడేషన్‌లో బీ ప్లస్ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని యూజీసీ అధికారులు అటానమస్ హోదాను ప్రకటించారని పేర్కొన్నారు. ఈ హోదాతో కళాశాలకు కొత్త కోర్సులు, అధ్యాపకులు, సిబ్బంది పోస్టులు వస్తాయన్నారు. వసతులకోసం నిధులు మంజూరు కావడంతో పాటు విద్యార్థులకు అనేక సేవలు అందుతాయని తెలిపారు. విద్యార్థులు యూనివర్సిటీకి వెళ్లకుండా ఇక్కడి నుంచే మెమోలు, కాన్వకేషన్‌తో పాటు ఇతర ధ్రువ పత్రాలు పొందవచ్చునార్రు. కళాశాలకు అటానమస్ ప్రకటించడంతో రాష్ట్ర విద్యా కమిషనర్ దేవసేనను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. దాంతో పాటు కళాశాలకు ప్రహరీ నిర్మించాలని వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి :ఆర్డీఓ

హుజూర్‌నగర్, జూలై16 : రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని హుజూర్‌నగర్ ఆరీఓ శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో డివిజన్‌లోని డీలర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్ఓ పుల్లయ్య మాట్లాడుతూ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో సీఐ చరమందరాజు, డీటీసీఎస్ రాజశేఖర్, డీటీ కమలాకర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణను అభినందిస్తున్న సంఘం సభ్యులు.

తిరుమలగిరి(సాగర్), జూలై 16: ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పసుపులేటి కృష్ణ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికలో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా గుత్తా మోహన్‌రెడ్డి, కోశాధికారిగి మేదరి భాస్కర్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఎన్నికల కమిటీ ఛైర్మన్ మర్రి ఎలియాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు పున్నా రామకృష్ణ, వేణుమాధవ్, జయరాములు, గుమ్మడవెల్లి శ్రీను, అస్లాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిలా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, విజయలక్ష్మీపాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మునుగోడు,జూలై 16 : టీఎస్‌యూటీఎఫ్ మునుగోడు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదును సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మునుగోడు, కొంపెల్లి, కొరటికల్, చీకటిమామిడి, మహాత్మజ్యోతిరావు పూలే, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, కొంపెల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్‌నారాయణ, పెరిక నర్సింహ,సోమగోని సతీశ్‌కుమార్, బిక్కమాల రాములు, ఉయ్యాల యాదయ్య, సంజీవయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మార్కాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

చిన్నారుల భవితకు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రం

● మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జూలై 16 : చిన్నారుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్‌వాడీ కేంద్రాలే అని, తల్లిదండ్రులు రెండేండ్ల నుంచి ఐదేండ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. అమ్మ ఒడి అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 4, 9వ వార్డుల్లో నిర్వహించిన అవగాహన ర్యాలీల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో చదువు నేర్పిస్తారని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దాసరి నగిత, అంగన్‌వాడీ టీచర్లు స్వరాజ్యం, గుండగాని జానకమ్మ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీమకట్‌లాల్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలు

మేళ్లచెర్వు : ఐసీడీఎస్ మేళ్లచెర్వు సెక్టార్ సూపర్‌వైజర్ రమణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రియాంక, శ్రీదేవి, శ్రీలత, వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని అంగన్‌వాడీ-4లో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ గాయత్రి భాస్కర్ పాల్గొని మాట్లాడారు. అంగన్ వాడీ టీచర్ సరళ కుమారి, ఆర్పీ గాయత్రి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కటకం ఉమ, పుష్పవతి,అరుణ, అనసూయమ్మ, యల్లావుల మల్లమ్మ. గ్రామ పంచాయతీ కార్యదర్శి అమరవరపు సుధీర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని 6వ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, వార్డ్ ఆఫీసర్ గోపీనాథ్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

బొడ్రాయిబజార్, జూలై 16 : చివ్వెంల మండల కేంద్రానికి చెందిన సిరపంగి జాషువా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి పదో తరగతి మిత్రులు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో షేక్ ఆరిఫ్, గోగుల నరేశ్, పల్లేటి ఉపేందర్, గరిడేపల్లి శివ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై నిబంధనలు సరికాదు : సీపీఎం

పాలకవీడు, జూలై 16 : రైతుల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న కొర్రీలు సరికాదని సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాశ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డులు, పాస్ పుస్తకాలు లేని రైతుల లక్షల్లో ఉన్నారని, ప్రభుత్వ విధించిన నిబంధనల కారణంగా వీరు నష్టపోతరని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

హుజూర్‌నగర్, జూలై16 : పట్టణంలోని పలు పాన్‌షాపుల్లో మంగళవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ పాన్‌షాపులో రూ. 3వేల విలువరైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు షాపు యజమనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో కిరాణం షాపులో గుట్కాలు విక్రయిస్తున్న పిండ్రాతి నాగేశ్వర్‌రావు, శ్రీరంగం దుర్గారావుపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ.6 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

హుజూర్‌నగర్ : అనుమతులు లేకుండా లింగగిరి నుంచి హుజూర్‌నగర్‌కు ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగారం, జూలై 16 : మండలంలోని ఫణిగిరి వద్ద జాతీయ రహదారి 365బీపై మంగళవారం తెల్లవారుజామున రోడ్డుపై ఆగిఉన్న లారీని పాల వ్యాన్ వెనుక నుంచి ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి గ్రామానికి చెందిన బైరబోయిన సైదులు పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. జనగాం వెళ్లి పాలు తీసుకొచ్చేందుకు వ్యాన్‌లో బయల్దేరాడు. తమిళనాడుకు చెందిన లారీ మరమ్మతుల కారణంగా ఫణిగిరి వద్ద రోడ్డుపై ఆగింది. అయితే తెల్లవారు జామున నిద్రమత్తులో ఉన్న సైదులు లారీని గమనించకుండా వెళ్లి దానిని వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో సైదులు రెండు కాళ్లకు, ఛాతీభాగంలో బలమైన గాయాలయ్యాయి. ఎస్ఐ వెంకటరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి, అనంతరం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

'ప్రభుత్వ పథకాలు కొంతమందికేనా'

చివ్వెంల, జూలై 16 : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలు కొంతమందికే అందుతున్నాయని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా నాగునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పలు నిబంధనలు పెడుతూ పేదలకు అందకుండా చేస్తుందన్నారు. రేషన్ కార్డు ఉన్నవారికే రుణ మాఫీ అని ప్రకటించడం వల్ల కార్డులు లేని పేద రైతులు రుణమాఫీ పొందలేక పోయే ప్రమాదం ఉందన్నారు. కేసీఆర్ పాలనలో రైతులందరికీ ఏ విధంగా రుణమాఫీ చేశారో ఇప్పుడు కూడా అలాగే చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధిహామీ నిధులు రికవరీకి ఆదేశాలు

సామాజిక తనిఖీ సభలో పాల్గొన్న అధికారులు

చివ్వెంల, జూలై 16 : ఉపాధి హామీ పనులపై ఖర్చు చేసిన నిధుల్లో తేడా లుండడంతో రూ. 3,83,804 రికవరీ చేయాలని డీఆర్‌డీఓ మధుసూదన్ రాజు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 2023 జనవరి1 నుంచి మార్చి 31, 2024 వరకు జరిగిన పనులకు సంబంధించిన ఖర్చుల వివరాలను అధికారులు సభలో చదివి నివిపించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ పనులు సక్రమంగా చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సంతకాలు లేకుండా పేమెంట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చనిపోయిన మెక్కల స్థానంలో కొత్తవి నాటాలని సూచించారు. మండలంలోని బండమీది చందుపట్ల గ్రామం నుంచి అత్యధికంగా రూ 75 వేలు రికవరీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ శిరీష, అంబుడ్స్‌మెన్ లచ్చిరామ్‌నాయక్, ఎంపీడీఓ సంతోశ్ కుమార్, ఎస్ఆర్‌పీలు సాంబశివ చారి, సురేశ్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి లింగారెడ్డి, విజిలెన్స్ మేనేజర్ ఆశాకుమారి, ఏపీఓ నాగయ్య, ఈసీ జ్యోతి, డీఆర్‌పీలు నాగయ్య, వాసు, ఏకలక్ష్మి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో ముగిసిన వారాహి ఉత్సవాలు



వారాహి దేవి ఉత్సవాలకు హాజరైన భక్తులు

సూర్యాపేట రూరల్, జూలై 16 : సూర్యాపేట పట్టణ పరిధిలోని పిల్లలమర్రి శివాలయంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణధిపతి పూజ, ప్రధాన కలశార్చన, చక్రదేవతకు అభిషేకం, వారాహి దేవికి కుంకుమార్చన, విశేష అలంకరణ, నీరాజన మంత్ర పుష్పం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నర్సింగ్‌భట్ల విద్యార్థినులకు ట్రిపుల్ ఐటీలో సీటు

రాపోలు భవజ్ఞ | వెంపల్లి పల్లవి | పెద్దబోయిన రవి | చిమట మనుశ్రీ

నల్లగొండ రూరల్,జూలై 16: మండలంలోని నర్సింగ్‌భట్ల జడ్పీహెచ్ఎస్‌లో ఇటీవల పదోతరగతి పూర్తి చేసుకున్నా ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం మారయ్య తెలిపారు. విద్యార్థినులు రాపోలు భవజ్ఞ (9.8జీపీఏ) ,వెంపల్లి పల్లవి(9.7 జీపీఏ), పెద్దబుబోయిన రవి(9.7 జీపీఏ) మంగళవారం అభినందించారు. అలాగే ఎంఈఓ కత్తుల అరుంధతి విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీటు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాఠశాల అభినందించారు.

● నిడమనూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి చిమట మనుశ్రీ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. ఇటీవల విడుదలైన రెండో దశ ఫలితాల్లో ప్రతిభను చాటి సీటును దక్కించుకుంది. మనుశ్రీ ని ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత, అధ్యాపకులు అభినందించారు.

24 నుంచి మహిళలకు నిత్య పూజా విధానంపై శిక్షణ

అడవిదేవులపల్లి, జూలై 16: ఈ నెల 24 నుంచి 28వరకు నిత్యా పూజా విధానంపై మండల కేంద్రంలోని రామమందిరంలో మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చక పరిషత్ సభ్యుడు కూరాకుల రవీందర్‌కుమార్ మంగళవారం తెలిపారు. 18-50 ఏండ్ల లోపు చదవడం, రాయడం వచ్చిన మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బూరుగడ్డ ఆంజనేయుడికి ఆకుపూజ

ఆంజనేయుడికి ఆకుపూజ నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్ రూరల్, జూలై16 : మండలంలోని బూరుగడ్డ ఆది వరహా నరసింహ, వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామికి 108 తమల పాకులతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీశ్‌కుమారా చార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తొలి ఏకాదశికి ఆలయాల ముస్తాబు

మఠంపల్లి, జూలై 16 : మండలంలోని మట్టపల్లి రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించినట్లు, స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్ తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నల్లగొండ జిల్లా జడ్జి నాగరాజు

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

● నల్లగొండ నల్లగొండ జిల్లా కోర్టు ప్రధాన జడ్జి ఎం.నాగరాజు

గరిడేపల్లి, జూలై 16 : వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని నల్లగొండ జిల్లా కోర్టు ప్రధాన జడ్జి ఎం. నాగరాజు సూచించారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఉన్న కేవీకేలో మంగళవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ -96 వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవీకే ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందుతున్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, నాణ్యత, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు అవసరమైన సాంకేతికతను శాస్త్రవేత్తలు రైతులకు అందించాలన్నారు. అనంతరం కేవీకేలో ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో

కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, ఎ.కిరణ్, టి.మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతో యువతకు ఉద్యోగావకాశాలు

● ఎమ్మెల్యే మందుల సామేల్



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి, జూలై 16 : గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలుగుపల్లి గ్రామ శివారులో ఉన్న 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ భూమి పక్కనే నీటి సదుపాయం, జాతీయ రహదా కూడా ఉండడం వల్ల ఈ ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటుందని, ఈ విషయాన్ని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వివరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రితో మాట్లాడి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తుంగతుర్తిలో డిగ్రీ కళాశాల, తిరుమలగిరిలో జూనియర్ కళాశాల, మోత్కూరులో ఆర్టీసీ బస్సు డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా మార్చే విషయమై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తాసీల్దార్ కంఠమయ్య, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు ఉన్నారు.

ఘనంగా సీత్లా పండుగ

తిరుమలగిరి (సాగర్) : గాత్ తండాలో నీటిని తీసుకెళ్తున్న గిరిజన మహిళలు

తిరుమలగిరి(సాగర్), జూలై 16 : మండలంలోని గాత్‌తండాలో గిరిజనులు సీత్లా పండుగను వైభవంగా జరుపుకుంటారు. పండుగ సందర్భంగా గ్రామ దేవతలకు తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనం సమర్పించారు. గిరిజన మహిళలు గ్రామ దేవతకు బిందెల ద్వారా నీటిని తీసుకెళ్లి అభిషేకం చేసి తమ మొక్కులను చెల్లించుకుంటారు. వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని పూజలు చేశారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారుకుంట తండాలో గిరిజనులు మంగళవారం సీత్లా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు గ్రామ దేవతలకు నైవే ద్యం, మొక్కులను చెల్లించుకొని వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు, పశుపక్ష్యాదులు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కొర్ర కృష్ణకాంత్, మాజీ సర్పంచ్ కుర్ర సుజాత, బాలాజీ, పూల్సింగ్, బికారి, కోట్య, రంగా, లచ్చిరాం, రాజు, సీతారాం, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రవి, బాలు, స్వామి పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : బంగారుతండాలో పూజల్లో పాల్గొన్న గిరిజనులు

దోరెపల్లివాసికి ఎంజీయూ డాక్టరేట్

ప్రొఫెసర్‌కు రికార్డును అందజేస్తున్న ఖదీర్

రామగిరి, జూలై 16: కనగల్ మండలం దోరెపల్లికి చెందిన ఎండీ. ఖదీర్‌కు ఎంజీయూ డాక్టరేట్ ప్రకటించింది. యూనివర్సిటీ కెమిస్ట్రి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేశ్ పర్యవేక్షణలో 'సింథసిస్ క్యారెక్టరేషన్ బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీస్, ఆఫ్ న్యూ 1. 3. 4 ఆక్సా డయాజోల్-2 అమీన్ ఆఫ్ 1, 8 నాఫ్తరిడి 3 ఫినాక్సి ఫీనైల్ , టాలిల అండ్ స్కిప్ బేస్ డెరివేటివ్స్' అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్ అందజేశారు. దీంతో ఖదీర్‌కు మిత్రులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

అనురాగ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

అనంతగిరి, జూలై 16 : మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని గోల్డ్‌మెన్ సాచ్ కంపెనీ వైస్ చైర్మన్ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై ఇంజినీరింగ్, ఎంబీఏ పట్టభద్రులకు పట్టాలను అందించారు.